## క్లుప్తంగా

### ఇఫ్తార్ విందు



పెద్ద మసీదులో ఇఫ్తార్ విందు అందజేస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి

ఆత్మకూరు: ఆత్మకూరుకు చెందిన శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి శుక్రవారం రాత్రి పెద్ద మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సుమారు 450 మందికిపైగా ముస్లింలు విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, కేవీ శేషారెడ్డి, అచ్చోలు నారసింహారెడ్డి, రామిరెడ్డి అశోక్‌రెడ్డి, నెల్లూరు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సీఏఏను తక్షణమే వెనక్కు తీసుకోవాలి



ప్రత్యేక ప్రతులు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

ఉదయగిరి: బీజేపీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలుకు నిబంధనలు ప్రకటించడంతో అన్ని వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే నిబంధనలు, చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే ప్రతిఘటన తప్పదని సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, ఫర్దిన్‌బాషా, వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో సీఏఏకు వ్యతిరేకంగా ప్రత్యేక ప్రతులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, దేశ సమైక్యతకు ప్రమాదకరమన్నారు. ఈ చట్టం వల్ల దేశంలో ఉద్రిక్తలు ఏర్పడడంతో పాటు అశాంతి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం



కాకివాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

చేజర్ల: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. తూర్పుకంభంపాడు, కాకివాయి, కండాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, నాయకులు రామసుబ్బారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, రమేష్, నర్సయ్య, కోటి వసంత, పెంచలమ్మ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

ఆత్మకూరు: ప్రజల పాపాల ప్రక్షాళన కోసం శిలువను మోసి ప్రాణత్యాగం చేసిన రోజును గుడ్‌ఫ్రైడేగా జరుపుకోవడం ఆనవాయితీ అని ఆయన ప్రజల కోసమే జన్మించి ప్రాణాలు వదిలారని చర్చిలలో పాస్టర్లు అన్నారు. పట్టణంలోని పలు చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏసుక్రీస్తు చరిత్రను పాస్టర్లు వివరించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**వాడవాడలా గుడ్ ఫ్రైడే**

ఉదయగిరి: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహంచారు. పాస్టర్లు గుడ్‌ఫ్రైడే విశిష్టత వివరించడంతో పాటు, దైవ సందేశాలందించారు.

వరికుంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విరువూరు, వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లి, తూర్పుబోయమడుగుల, కనియంపాడు, తదితర గ్రామాల్లో చర్చిల్లో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశాలు అందించారు.

జలదంకి: మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడేని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జలదంకి, గట్టుపల్లి, బ్రాహ్మణక్రాక, జమ్మలపాళెం గట్టుపల్లి తొమ్మిదో మైలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# జనం లేని ప్రజాగళం

**వెలవెలబోయిన సభాస్థలి**

- జనం కోసం గంటపాటు చంద్రబాబు పడిగాపులు
- కావ్య వైఖరితోనే దూరమైన మిత్రపక్షాలు, కార్యకర్తలు
- ప్రజాగళం అట్టర్‌ఫ్లాప్‌తో అభ్యర్థిపై చంద్రబాబు అసహనం
- హెలికాప్టర్‌లో కాకుండా రోడ్డు మార్గంలో వింజమూరుకు పయనం



చంద్రబాబు మాట్లాడుతుండగా ఖాళీగా కనిపిస్తున్న సభా ప్రాంగణం

కావలి : 'ఇంతన్నాడు.. అంతన్నాడు.. గంగరాజు ఆపై ఓగ్గేశాడు గంగరాజు..' అనే సినీ గేయం.. కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి సరిపోతుందని పట్టణంలో ఎవరి నోట విన్నా.. ఇదే మాట వినిపిస్తోంది. కావలిలో టీడీపీని బలోపేతం చేశానని రోజూ తన పెయిడ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్న కావ్య.. టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ అట్టర్ ఫ్లాఫ్ కావడంతో సర్వత్రా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. నిత్యం అత్యంత రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రజాగళం సభను మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాలని భావించారు. చంద్రబాబు హాజరయ్యే ఈ సభకు జనసమీకరణ విషయంలో కావ్య కృష్ణారెడ్డి పార్టీ క్యాడర్‌ను పూర్తిగా దూరంగా ఉంచారు. మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనతో పాటు సొంత పార్టీ కార్యకర్తలను కూడా ప్రజాగళానికి దూరంగా పెట్టారు. కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లపై ముందస్తుగా నాయకులు, కార్యకర్తలతో ఎటువంటి సమావేశాలు నిర్వహించకుండా, గ్రామాల్లో ప్రచారం చేయకుండా ఉద్దేశపూర్వకంగా బాధ్యతలన్నీ తన క్వారీల్లో పని చేసే గుమస్తాలకు, బంధువులకు అప్పగించారు. అయితే చంద్రబాబు సభకు వచ్చేందుకు నియోజకవర్గం నుంచే కాకుండా కనీసం పట్టణం నుంచి కూడా జనాలను సమీకరించడంలో విఫలమయ్యారు. కాగా చంద్రబాబు పది నిమిషాలు ముందుగానే పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగారు. కానీ సభాస్థలంలో జనాలే లేరనే సమాచారంతో దాదాపు గంట పాటు జనం కోసం మైదానంలోనే ఉన్న బస్సులో చంద్రబాబు ఉండిపోయారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు జనాల కోసం గంట పాటు కావలిలో పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది. కావ్య వైఖరి కారణంగా మిత్రపక్షాలతో పాటు సొంత పార్టీ కార్యకర్తలు కూడా జనసమీకరణకు దూరంగా ఉండడంతో జనాలు రాక సభాస్థలి వెలవెలబోయింది. దీంతో ప్రజాగళం సభ ఉంటుందా లేక రద్దవుతుందా అనే అనుమానాలు కార్యకర్తల్లో వ్యక్తమయ్యాయి. ఎట్టకేలకు వెయ్యి మంది పోగుకావడంతో బస్సులోనే సభాస్థలికి చేరుకున్నాడు. పార్టీ పరిస్థితి, అభ్యర్థి జనసమీకరణ చేసి ఉంటే ఓపెన్ టాప్ వాహనంలో రోడ్డు షా చేసుకుంటూ సభాస్థలికి చేరుకునేవారు. కానీ ఆ పరిస్థితి లేకపోవడంతో బస్సులో సభ స్థలికి వచ్చారు.

**డబ్బులిచ్చినా.. సభాస్థలికి కూడా రాని జనం**

ప్రజాగళం సభను తానే అన్నీ అయి విజయవంతం చేయాలని భావించిన టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ముందే తన బలహీనతను చాటుకున్నాడు. మిత్రపక్షాలు, పార్టీ కేడర్‌కు జనసమీకరణ బాధ్యతలు అప్పగిస్తే భారీగా డబ్బులు డిమాండ్ చేస్తారనే దుగ్ధతో తన వద్ద పనిచేసే గుమాస్తాలకు జనసమీకరణ బాధ్యతలు అప్పగించాడు. అయితే వారు జనాలను తీసుకు వచ్చేందుకు కావ్య వర్గీయులు ఆపసోపాలు పడ్డారు. ఒక్కొక్క మనిషికి రూ.500 వంతున ఇస్తామంటూ బతిమిలాడినా చంద్రబాబు సభకు తాము రామంటూ తెగేసి చెప్పారు. చివరకు బతిమిలాడి, భంగపడి ముందుగానే డబ్బులిచ్చి, ఆటోలు ఏర్పాటు చేసినా.. కనీసం సభా స్థలంలో అర్ధగంట కూడా నిలవకుండా వెళ్లిపోయారు. పట్టణంలోని పలు చోట్ల నుంచి మహిళలను తరలించిన ఓ చోటా నేత వారికి డబ్బులిచ్చేందుకు బహిరంగంగానే స్లిప్పులు పంపిణీ చేశారు. ఆటోల్లో తీసుకువచ్చిన జనాలకు 'రాజేశ్వరి ఐస్' కంపెనీ పేరుతో ఉన్న స్లిప్పులను సభాస్థలి వద్దే పంపిణీ చేశారు.

**సభ ముగిసే సరికి ప్రాంగణమంతా ఖాళీ**

ఎంతో కష్టపడి అరకొర జనాన్ని సమీకరించినా.. వారు సైతం చంద్రబాబు తనదైన శైలిలో తన గురించి గొప్పలు చెప్పుకోవడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు, దూషణలు చేస్తుండడంతో అక్కడున్న వారు ఛీ వీడు మారడు అంటూ వెళ్లిపోవడం కనిపించింది. జగన్ ఎంత చేశాడో మనకు తెలియదా అంటూ చర్చించుకుంటూ మహిళలు వెళ్లివడంతో సభా ప్రాంగణం మొత్తం ఖాళీ అయిపోయింది.

**కావ్యకు చీవాట్లు?**

కావలి ప్రజాగళం సభకు జనసమీకరణ చేయడంలో ఘోరంగా విఫలమైన టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి చంద్రబాబు బాగా తలంటినట్లు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాగళం సభ ఎంచుకున్న నాలుగు రోడ్ల కూడలి ట్రంక్‌రోడ్డు సాధారణంగానే కిటకిటలాడుతోంది. అత్యంత రద్దీగా ఉండే ఈ సెంటర్‌లో కనీసం ఎటుచూసినా వెయ్యి నుంచి రెండు వేల మందే ఉండడం కనిపించిందని రాజకీయ వర్గాల విశ్లేషణ. కావలిలో టీడీపీ బలంగా ఉండేదని.. ఎన్నికల సమయానికి ఎందుకు ఇంత బలహీనంగా మారిందంటూ చంద్రబాబు కావ్యపై రుసరుసలాడినట్లు తెలిసింది. కావలి తర్వాత వింజమూరులో ప్రజాగళం సభకు చంద్రబాబు హాజరు కావాల్సి ఉండగా, కావలిలో జనసమీకరణ కోసం గంట పాటు పడిగాపులతో వింజమూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. నీ వల్ల ఇక్కడ.. అక్కడ సభ అలస్యమైందంటూ చంద్రబాబు సీరియస్ అయినట్లు సమాచారం.

### బాబు ప్రచారంలో చిన్న పిల్లలతో షో



బాబు రోడ్‌షో జరిగే ముందు బంగ్లా సెంటర్ సమీపంలో బెలూన్లు ప్రదర్శిస్తున్న చిన్నపిల్లలు

వింజమూరు (ఉదయగిరి): వింజమూరులో చంద్రబాబు శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం రోడ్‌షో కార్యక్రమంలో భాగంగా టీడీపీ బెలూన్లు పట్టుకునేందుకు ఆ పార్టీ నేతలు చిన్న పిల్లలను తీసుకువచ్చారు. వారికి డబ్బులిచ్చి ఈ పనులకు పురమాయించారని, ఆ పిల్లలే తెలిపారు. ఈ వ్యవహారంపై పిల్లలను ప్రశ్నించగా తాము కొండాపురం మండలం రామానుజపురం నుంచి వచ్చామని, 8, 9, 10 తరగతులు చదువుతున్నట్లుగా చెప్పారు. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలు పాల్గొనకూడదని నిబంధన ఎన్నికల కమిషన్ పెట్టినప్పటికీ టీడీపీ దానిని పాటించకపోవడం గమనార్హం.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

కలిగిరి: మండలంలోని తూర్పుదూబగుంటకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత గణేశం మీరారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మీరారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం భట్టువారిపాళెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బండి చంద్రను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, తదితరులున్నారు.

# నిఖార్సైన వైఎస్సార్‌సీపీ మా వెంటే

- కొందరు పార్టీ ఎందుకు మారుతున్నారో ప్రజలకు తెలుసు
- ఆషాఢభూతులతో పార్టీకి వచ్చే ఏమీ లేదు
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి ఇప్పుడు కొందరు పార్టీలు మారుతున్నారని, వారెందుకు మారుతున్నారో ప్రజలందరికీ తెలుసునని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విమర్శించారు. అసలు, సిసలైన నిఖార్సైన వైఎస్సార్సీపీ క్యాడర్ మా వెంటే ఉందన్నారు. డబ్బుల కోసం పార్టీలు మారే కుక్కమూతి పిందెలు, ఆషాఢభూతులు వల్ల వైఎస్సార్‌సీపీకి వచ్చే నష్టమేమి లేదన్నారు. మండలంలోని నందవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలు మారుతున్న వారంతా గతంలో వైఎస్సార్‌సీపీకి వ్యతికేకంగానే పని చేశారన్నారు. రెండు సార్లు మా సోదరుడు, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి వెంట నడిచి ఆయన్ను గెలిపించి ప్రజాప్రతినిధిగా నిలబెట్టేందుకు తోడుగా ఉన నాయకులంతా ఇప్పుడు మా వెంటే ఉన్నారన్నారు. పార్టీ కోసం నిజంగా కష్టపడిన నాయకులంతా మాతోనే నడుస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడంతో మా పార్టీలోకి వలస వచ్చిన నేతలే ఇప్పుడు తిరిగి వెళ్లిపోతున్నారన్నారు. ఇటువంటి వారు పార్టీ వీడి వెళ్లిపోతున్నారంటూ డబ్బా గొట్టుకుంటూ వైఎస్సార్‌సీపీకి ఏదో నష్టం జరిగిపోతుందంటూ ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. నిఖార్సైన అభిమానులు, క్యాడర్, నాయకులతో పాటు ప్రజలే మా బలమన్నారు. 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు అందజేశారని, వైఎస్సార్ చేయూత పథకం అందజేసిన సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా ఆలస్యమవుతాయని జగనన్న ప్రజలకు ముందుగానే చెప్పారన్నారు. తప్పక సంక్షేమాన్ని పూర్తిగా అందజేయడం జరుగుతుందని, ప్రజాశీర్వాదంతో 175 అసెంబ్లీ స్థానాల్లో 175, 25 పార్లమెంట్ స్థానాల్లో గతం కంటే ఘన విజయం సాధిస్తామన్నారు.

# వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నా..



టీడీపీకి రాజీనామా చేసి లేఖను చూపుతున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

- టీడీపీకి రాజీనామా చేశాను..
- కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు: మంచి రోజు చూసుకుని వైఎస్సార్‌సీపీలో జగనన్న సమక్షంలో చేరనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం అల్లూరులోని ఆయన నివాసంలో అనుచరులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కావలిలో చంద్రబాబు పర్యటన సమయంలో టీడీపీకి విష్ణువర్ధన్‌రెడ్డి రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2019లో తాను టీడీపీ తరఫున పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని, అప్పటి నుంచి టీడీపీ అధిష్టానం ఏ రోజు కూడా తనను పట్టించుకోకుండా అగౌరవ పరిచిందన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు పెద్దలు తనను కలిసి పార్టీలోకి రావాలని ఆహ్వానించడం జరిగిందని. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి కూడా తనతో మాట్లాడి కచ్చితంగా పార్టీలోకి రావాలని ముఖ్యమంత్రిని ఒక్కసారి కలవాలని కోరారన్నారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలవడం జరిగిందని, ఆయన తనను ఆప్యాతగా హత్తుకుని, తనపట్ల చూపించిన అభిమానంతో ఫిదా అయినట్లు తెలిపారు. పార్టీలోకి రావాలని కచ్చితంగా తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. తాను మొదటి నుంచి దివంగత రాజశేఖరరెడ్డి కుటుంబానికి అభిమానని, ఆయన అంటే తనకు ఎంతో అభిమానమని, తన అభిమానుల నిర్ణయం మేరకు మంచి రోజు చూసుకుని జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన పురిణి ఎంపీటీసీ దిలీప్ కూడా ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరుడు బాలకృష్ణం రాజు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేకపాటి



దువాలో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి

మండలంలోని నందవరంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక ముస్లిం మైనార్టీలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తొలుత ముస్లింలతో కలిసి స్థానిక మసీదులో ప్రత్యేక దువాలో విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. పాదయాత్రలో ముస్లిం సమస్యలను తెలుసుకున్న ఆయన అధికారంలోకి రాగానే అండగా నిలిచారన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లుగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఉర్దూకు రాష్ట్ర రెండో అధికార బాషా హోదా కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం ఇఫ్తార్‌లో ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, అంబటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలోకి 50 కుటుంబాల చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: మండలంలోని తొమ్మిదో మైలుకు చెందిన 50 కుటుంబాలు శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, సొసైటీ అధ్యక్షుడు కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, నాయకులు దేవరపల్లి రఘురామిరెడ్డి, వంటేరు రామచంద్రారెడ్డి, ఇందిరా సీడ్స్ అధినేత దేవరపల్లి మాల్యాద్రిరెడ్డి, వేలమూరి శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జనమే సైన్యం..

- ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి పల్లెల్లో బ్రహ్మరథం
- విజయోత్సవ ర్యాలీలా సాగిన ప్రచారం
- ప్రచార సారథులుగా మారిన లబ్ధిదారులు, ప్రజలు



బిట్రగుంట: కొల్లదిన్నెలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి విజయ తిలకం దిద్దుతున్న మహిళలు

బిట్రగుంట: బోగోలు మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన పేదలు, పింఛన్‌తో జీవనం సాగించే అవ్వతాతలు, ప్రభుత్వ పాలనతో అభిమానులుగా మారిన ప్రజలే ప్రచార సారథులుగా మారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెంట సైన్యంలా కదిలారు. మండలంలోని ఏనుగులబావి పంచాయతీ కొల్లదిన్నె నుంచి ఎమ్మెల్యే రెండో రోజు శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కొల్లదిన్నెతో పాటు ముంగమూరు, కడనూతల, కోవూరుపల్లి, విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీల్లో ప్రచారం నిర్వహించగా ప్రతిచోటా ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో, యువత పూల వర్షంతో స్వాగతం పలకడంతో ప్రచార కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించింది. ఎమ్మెల్యే వస్తున్న విషయం తెలుసుకున్న ప్రజలు ఒక్కో గ్రామంలో రెండు గంటల ముందు నుంచే ఎదురుచూస్తూ స్వాగత సన్నాహాలు చేశారు. విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీలో ప్రచార కార్యక్రమం కాస్త ఆలస్యమై చీకటి పడ్డా కూడా యువత రోడ్లపైనే ఎదురు చూసి ఘన స్వాతం పలికారు. ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో అన్నీ వర్గాలు సంతోషంగా ఉండడంతో ప్రజలే స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని జై జగన్ నినాదాలు చేశారు. 2019లో జరిగిన ఎన్నికలు చీకటి పాలనకు చరమగీతం పాడితే, 2024లో జరిగే ఎన్నికలు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తాయంటూ తమ సంతోషాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్నారు. రానున్న ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని చరిత్రలో నిలిచిపోయే మెజారిటీతో గెలిపించి జగనన్న రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు.

### నేడు మేకపాటి విజయ సంకల్ప యాత్ర

కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాళెం పంచాయతీలో శనివారం ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కాటం రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

### నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

చేజర్ల: మండలంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత బోడిపాడులోని కొండారెడ్డి నివాసంలో నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు గొల్లపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. రాత్రి చేజర్లలోని జామియా మసీదులో ప్రత్యేక పార్థనలు, ఇఫ్తార్ విందులో పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

## ఆత్మకూరులో తొలి ఏసీ థియేటర్ ప్రారంభం



లైటింగ్‌లతో, నూతన స్క్రీన్‌ను తీర్చిదిద్దిన సినిమా హాలు లోపలి దృశ్యం

ఆత్మకూరు: సినిమా హాళ్లకు రోజురోజుకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో ప్రేక్షకులను సినిమా హాళ్ల దిశగా నడిపించేందుకు ఆయా థియేటర్ల యాజమాన్యాలు అనేక ఆకర్షణలు చేస్తున్నారు. జిల్లా కేంద్రాలకే గతంలో పరిమితమైన ఏసీ థియేటర్లు ప్రస్తుతం ఆత్మకూరు వంటి 'సీ' సెంటర్లలోనూ ఏర్పాటు చేయడం విశేషం. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇళ్లలోనే హోం థియేటర్లు, టీవీల్లో నూతన సినిమాలను వీక్షిస్తూ సినిమా హాళ్లకు రద్దీ తగ్గిన విషయం తెలిసిందే. దీంతో గతంలో ప్రజాదరణ పొందిన సినిమా హాళ్లు అనంతర పరిణామాల్లో కల్యాణ మండపాలుగా, వ్యాపార సముదాయాలుగా (కాంప్లెక్స్) రూపాంతరం చెందిన విషయం పరిపాటైంది. అయితే ఆత్మకూరు పట్టణంలో గతంలో మూడు సినిమా హాళ్లు ఉండగా, ఒకటి కల్యాణ మండపంగా మారింది. మరో రెండు వివిధ చిత్రాలు ప్రదర్శిస్తూ సాగుతున్నాయి. ప్రజల ఆదరణ తగ్గుతుండడంతో ఓ థియేటర్‌ను ఏసీ, ప్రత్యేక సౌండ్ సిస్టమ్, ప్రత్యేక తరహా కుషన్ సీటింగ్, తదితర విశేష హంగులతో తీర్చిదిద్దారు. శుక్రవారం నూతన చిత్రం విడుదలతో ఈ థియేటర్‌ను ప్రారంభించారు.